teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 348 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 1 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## మాజీ కేంద్ర మంత్రి, ఎల్కే అద్వానీకి భారతరత్న ప్రదానం

అద్వానీ ఇంటివద్ద అవార్డు అందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూ ఢిల్లీ, మార్చి 31 (తీన్మార్ న్యూస్): మాజీ కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత లాల్ కృష్ణ అద్వానీకి ఆదివారం భారత రత్న అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. ఈ నెల 30వ తేదీన నలుగురికి రాష్ట్రపతి భవన్ లో భారతరత్న అవార్డును అందించారు. మాజీ

మిగతా 2 లో

## గత ప్రభుత్వం అప్పుకు..

# ప్రస్తుతం తిప్పలు

### రుణం ఇచ్చిన సంస్థలు సర్కారుకు నోటీసులు

### ఒప్పందం ప్రకారం అప్పులు తీర్చాలంటూ ఒత్తిడి



బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక నిర్వహణ వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మెడకు చుట్టుకున్నది. ప్రాజెక్టు నిర్మాణం పేరుతో ఎడాపెడా చేసిన అప్పులు తీర్చాలని రుణం ఇచ్చిన సంస్థలు సర్కారుకు నోటీసులు పంపుతున్నాయి. ఒప్పందం ప్రకారం అప్పులు తీర్చాలంటూ ఒత్తిడి తెస్తున్నాయి.

తెలంగాణ బ్యూరో, మార్చి 31 (తీన్మార్ న్యూస్): గతంలో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) నుంచి నోటీసులు అందగా తాజాగా పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ) నుంచి వచ్చాయి. ఆర్ఈసీ నుంచి తీసుకున్న రుణాలు నెలవారీగా చెల్లించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదిరింది. పీఎఫ్‌సీ నుంచి తీసుకున్న రుణాల్లో మూడు పద్దులకు క్వార్టర్లీ పేమెంట్స్ జరగాల్సి ఉండగా మరో రెండింటికి నెలవారీ చెల్లింపులు జరగాల్సి ఉన్నది. అందులో భాగంగానే పీఎఫ్‌సీ నుంచి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి బకాయిల పేమెంట్స్

మిగతా 2 లో



## జిల్లాలోనే స.హ చట్టం దరఖాస్తుల

# నిర్లక్ష్యానికి చర్యలు

స.హ చట్టం అమలు బాధ్యత జిల్లా రెవిన్యూ, కలెక్టర్ లదే

చట్టం అమలుపై పర్యవేక్షణ, పరిశీలన లేకపోవడం బాధ్యతారాహిత్యమే

స.హ చట్టం సంరక్షణ కమిటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శేఖర్

సమాచార హక్కు చట్టం పై చట్టం ద్వారా చేస్తున్న దరఖాస్తులపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం పౌర సమాచార అధికారులు చాలా వరకు నిర్లక్ష్యాన్ని కనుభరుస్తున్నారని సమాచార హక్కు చట్టం సంరక్షణ కమిటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శేఖర్ అన్నారు.

హైదరాబాద్, మార్చి 31 (తీన్మార్ న్యూస్): దీనికి ప్రాధాన కారణంగా తెలంగాణలో రాష్ట్ర సమాచార కమిషన్ లో ఒక్క కమీషనర్ కూడా లేకపోవడం తద్వారా పిర్యాదుల, అప్పిళ్ల పరిశీలన, పర్యవేక్షణ, చర్యలు లేకపోవడమే అంటూ శేఖర్ తెలియచేశారు. ఈ సందర్భంగా ఆర్టీఐ ఆక్టివిస్టులు మరియు ఆర్టీఐ దరఖాస్తుదారులు వారి దరఖాస్తులకు వచ్చిన

మిగతా 2 లో

# కేయు రూ.431.20 కోట్ల బడ్జెట్‌కు అకడమిక్ సెనెట్ ఆమోదం

2024-2025 ఆర్థిక సం. కి

పలు అంశాలతో బడ్జెట్ ప్రవేశపెట్టిన కమిటీ

పలు విభాగాల్లో పరిశోధన, అధ్యాపకుల కొరతపై సాగిన చర్చ

.. వివరాలు 2లో

## బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ లో చేరడంపై

# స్పందించిన కేసీఆర్

పార్టీలో చేర్చుకోవడం చిల్లర రాజకీయాలు :కేసీఆర్

వెంటాడుతాం, బజారులోకి ఈడుస్తామంటూ ఫైర్

ప్రజలను మోసం చేయొద్దని ప్రభుత్వానికి కేసీఆర్ సూచనలు

హైదరాబాద్, మార్చి 31 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడంపై తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ తాజాగా స్పందించారు. ఒకరినో, ఇద్దరినో మీ పార్టీలో చేర్చుకోవచ్చని అయితే అవన్నీ చిల్లర రాజకీయాలని ఆయన మండిపడ్డారు. రణరంగమైనా ప్రభుత్వం మెడలు వంచుతామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టేది లేదని హెచ్చరించారు. బీఆర్ఎస్ మహాసముద్రం లాంటి పార్టీ అని, బీఆర్ఎస్ దళాలు తిరుగుతున్నాయని చెప్పారు. మిమ్మల్ని వెంటాడుతాం, తరుముతాం, లెక్కలు తీస్తాం, బజారులోకి ఈడుస్తామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుల తరఫున పోరాడుతామని చెప్పారు. దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రాన్ని ఇంత తక్కువ సమయంలోనే ఇప్పుడున్న దుస్థితికి తీసుకొచ్చారని కేసీఆర్ ఫైర్ అయ్యారు. మంత్రులు, ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అవగాహన రాహిత్యంతో ఉన్న విద్యుత్, నీళ్లను సరిగ్గా

మిగతా 2 లో

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దీపాదాస్ మున్షి, రేవంత్‌రెడ్డి

శ్రీహరి, కావ్యలకు కీలక హామీ ఇచ్చినట్లు సమాచారం



హైదరాబాద్, మార్చి 31 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. అనుకున్నట్లుగానే ఆదివారం బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ ఇన్‌ఛార్జ్

మిగతా 2 లో

## రాష్ట్రంలో కోటి 11 లక్షల మందికి

# "ఉపాధి హామీ ద్వారా" ఉపాధి

ఏప్రిల్ నుంచి కూలీలకు రూ.300 చెల్లింపు

ఆదేశాలు జారీ చేసిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ

తెలంగాణ బ్యూరో, మార్చి 31 (తీన్మార్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. వ్యవసాయ పనులు తగ్గడంతో నెల రోజులుగా ఉపాధి హామీ పనులకు కూలీలు ఎక్కువగా వస్తున్నారు. దీంతో చెరువుల్లో పూడికతీత పనులు, కందకాలు, ప్లాంటేషన్, నర్సరీలు, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన భూములను సాగుకు అనుకూలంగా మార్చడం, చెరువుల నుంచి పొలాలకు వెళ్లే కాలువల్లో పూడిక తీయడం, ఇంకుడు గుంతలు తవ్వడం, నీరు నిలిచి

మిగతా 2 లో

# రికార్డు స్థాయిలో పెరుగుతున్న కరెంట్ వాడకం

భవిష్యత్‌లో మరింత పెరిగే అవకాశం ఉందని అధికారుల అంచనా

మే లో రావాల్సిన విద్యుత్ డిమాండ్ మార్చిలోనే రావడంతో అప్రమత్తమైన విద్యుత్ శాఖ

డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరాపై దృష్టి సారించిన అధికారులు



తెలంగాణ బ్యూరో, మార్చి 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మార్చి నెలలోనే ఎండలు భగభగలాడటంతో ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోతున్నాయి. విద్యుత్ వినియోగం పైపైకి వెళ్తోంది. వ్యవసాయంతోపాటు, పరిశ్రమలు, గృహ అవసరాలకు కరెంటు వాడకం రికార్డ్ స్థాయిలో పెరుగుతోంది. మే నెలలో రావాల్సిన విద్యుత్ డిమాండ్ మార్చి నెలలోనే రావడంతో విద్యుత్ శాఖ

మిగతా 2 లో

# మాదిగలకు కడియం చేసింది తీరని ద్రోహం

మాదిగలకు మొండిచేయి చూపిన కాంగ్రెస్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ

.. వివరాలు 2లో

## గత ప్రభుత్వం అప్పుకు.. ప్రస్తుత ప్రభుత్వంకు తిప్పలు

### మొదటి పేజీ తరువాయి

నోటీసులు వచ్చాయి. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం గతేడాది డిసెంబర్, ఈ సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలలకు గాను మొత్తం రూ.1,441 కోట్లు ప్రిన్సిపల్ (అసలు) చెల్లించాలని పీఎఫ్‌సీ మేనేజింగ్ డైరెక్టర్ ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. లేని పక్షంలో కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థను ఎన్‌పీఏ (నాన్ పర్‌ఫార్మింగ్ ఎస్సెట్)గా ప్రకటించాల్సి వస్తుందని ఆయన నోటీసు ద్వారా హెచ్చరించారు. ఒప్పందం ప్రకారం గత ప్రభుత్వంలోనూ ప్రిన్సిపల్ (అసలు) చెల్లించాలంటూ ఆయా కంపెనీలు లేఖలు రాసినా నిర్దిష్ట గడువులోగా పేమెంట్ జరగలేదు. ఈలోపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. బకాయిలు చెల్లించాలంటూ ఇరిగేషన్ డిపార్టుమెంటుకు రెండు కంపెనీలు లేఖలు రాస్తూ ఉన్నాయి. అందులో భాగంగా గతేడాది డిసెంబర్, ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి మాసాలకు చెల్లించాల్సిన ఐదు పద్దుల కింద రూ.1,441 కోట్లు చెల్లించాలని, లేని పక్షంలో కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్‌ను దివాలా తీసిన సంస్థగా ప్రకటించక తప్పని పరిస్థితులు ఉత్పన్నమవుతాయని పీఎఫ్‌సీ తన తాజా లేఖలో పేర్కొన్నది. ఇప్పటికిప్పుడు చెల్లింపులు చేసే పరిస్థితి లేకపోవడంతో వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పేమెంట్ చేయడంపై ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకోనున్నది. గత ప్రభుత్వం చేసిన నిర్వాకానికి ప్రస్తుత గవర్నమెంట్ జవాబుదారీగా వ్యవహరించాల్సి వస్తున్నదని ఇరిగేషన్ డిపార్ట్‌మెంటుకు చెందిన ఓ అధికారి వ్యాఖ్యానించారు. ఏ ప్రభుత్వం అప్పు చేసినా ఒప్పందం ప్రకారం తీర్చక తప్పదని, కానీ ట్రాన్సిషన్ పీరియడ్‌లో కొన్ని చిక్కులు ఉంటాయని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, అప్పటి వరకు కొన్ని సర్దుబాట్లు తప్పవని ఆ ఆఫీసర్ పేర్కొన్నారు. వాయిదాలు సకాలంలో చెల్లించక పోవడంతో వడ్డీ భారం పెరుగుతుందని, దీన్ని ప్రభుత్వం భరించడం మినహా మరో మార్గం లేదన్నారు. దివాలా సంస్థగా ప్రకటిస్తే కాళేశ్వరం కార్పొరేషన్‌కు భవిష్యత్తులో రుణాలు పుట్టకపోగా రాష్ట్ర ప్రభుత్వానికే చెడ్డ పేరు వస్తుందని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా బదులిచ్చారు.

## బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరడంపై స్పందించిన కేసీఆర్

### మొదటి పేజీ తరువాయి

వాడుకోవడం లేదని దుయ్యబట్టారు. కట్టిన ఇళ్లు, పెట్టిన పొయ్యి ఉన్నప్పటికీ రైతులకు ఇబ్బందులు తప్పట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలాచోట్ల రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారని ప్రభుత్వం ఆదుకోవాలని వాళ్లు డిమాండ్ చేస్తున్నారన్నారు. నీళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినందుకే తాము పంట వేశామని రైతులు చెప్పారని అన్నారు. మూడు జిల్లాలో ఎండిపోయిన పంటల్ని పరిశీలించానని, కాంగ్రెస్ అసమర్థత వల్లే పంటలు ఎండాయని ఆరోపించారు. 110 రోజుల్లనే ఇంత దుర్భరమైన పరిస్థితి చూస్తానని తాను అనుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సరైన నిర్ణయాలతో రైతులను ఆదుకుందన్నారు. న్యూయార్క్, లండన్‌లో కరెంటు పోయినా హైదరాబాద్‌లో కరెంట్ పోదనే నమ్మకాన్ని తాము కల్పించామని కేసీఆర్ చెప్పారు. యాదాద్రి, రామగుండం ద్వారా 5600 మెగా వాట్ల పవర్ వచ్చేలా అవకాశం కల్పించామన్నారు. కానీ పరిపాలకుల అసమర్థత విధానంతోనే ఈ దరిద్రం పట్టిందని తూర్పారపట్టారు. అందుబాటులో ఉన్న కరెంటు ఒక్కసారిగా స్విచ్ ఆఫ్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. టెక్నో గార్డ్స్‌తో విద్యుత్ అద్భుతంగా నడిపామని, వారం పది రోజుల్లోనే రైతుబంధు వేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పటికీ నాలుగో నెల కాబట్టి తాను గొంతు విప్పుతున్నానని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఎనిమిదేళ్ల పాటు ఒక్క ఎకరా ఎండనివ్వలేదని చెప్పారు. పూటకో స్టంట్ పెట్టి, ప్రజలను మోసం చేయొద్దని కేసీఆర్ సూచించారు.

## మాదిగలకు కడియం చేసింది తీరని ద్రోహం

హనుమకొండ, మార్చి 31 (తీన్మార్ న్యూస్): మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాదిగ నాయకులకు తీరని ద్రోహం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ ఆరోపించారు. ఆదివారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంద క్రిష్ణ మాట్లాడుతూ కడియం శ్రీహరి తన 40 ఏండ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ మదిగలను రాజకీయంగా ఎదగనివ్వకుండా అణగద్రొక్కాడని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాదిగ బిడ్డలైన స్టేషను ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, వరంగల్ సిటింగ్ ఎంపీ పసునూరి దయాకర్, వర్ధన్నపేట మాజీఎమ్మెల్యే ఆరూరి రమేష్ కడియం శ్రీహరి కారణంగానే బీఆర్ఎస్ పార్టీని వీడారని అన్నారు. తాటికొండ రాజయ్య కు స్టేషను ఘన్ పూర్ టికెట్ రాకుండా అడ్డుకుని తానే టికెట్ తెచ్చుకున్నాడని, ప్రస్తుతం లోకసభ ఎన్నికల సమయంలో సిటింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కు, ఆరూరి రమేష్ కు రాకుండా తన కూతురు కడియం కావ్య కు టికెట్ తెచ్చుకొని అవకాశ వాదంతో వారికి అన్యాయం చేసి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారరని విమర్శించారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా రాష్ట్రంలో మాదిగలకు మొండిచేయి చూపిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎస్సీ లలో అత్యధిక సంఖ్యలో మాదిగలు ఉన్నా ఒక్క ఎంపీ సీటు కేటాయించలేదన్నారు. నాగర్ కర్నూల్ లోకసభ స్థానంలో ఎస్సీ లలో మాదిగలు ఎనభై శాతం ఉంటే మాలలకు కేటాయించారని, పెద్దపల్లి లోకసభ స్థానంలో ఎస్సీలలో 75 శాతం ఉన్న మాదిగలకు కాకుండా మాలలకే టికెట్ కేటాయించారని అన్నారు. ప్రస్తుతం వరంగల్ లోకసభ స్థానంలో కూడా బైండ్ల సామాజిక వర్గంగా చెపుతున్న కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య కు టికెట్ కేటాయించారని అన్నారు. ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో మాదిగలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చరిన కడియం శ్రీహరి, కూతురు కావ్య

### మొదటి పేజీ తరువాయి

దీపాదాస్ మున్షి, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి చేరుకున్న కడియం శ్రీహరి, కావ్య కు దిపాదాస్ మున్షి, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి కడియం శ్రీహరితో పలు విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే, కడియం శ్రీహరికి ఫోన్ చేసి మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాగా వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కావ్య పేరును కాంగ్రెస్ హైకమాండ్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉంటే సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఢిల్లీలో ఇవాళ చర్చల తర్వాత పెండింగ్ 4 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించనున్నారు. అందులో వరంగల్ అభ్యర్థిగా కావ్య పేరు ఫైనల్ అవ్వొచ్చంటున్నారు. కడియం ఫ్యామిలీని కాంగ్రెస్‌లోకి తీసుకోవడంపై స్థానికంగా వరంగల్ నేతల నుంచి నిరసన వ్యక్తమైనా.. హైకమాండ్ అందరికీ సర్ది చెప్పింది. పార్టీ బలోపేతం కోసం తీసుకున్న నిర్ణయాల్ని గౌరవించాలని వారికి చెప్పారు. సీఎం రేవంత్ తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలుస్తోంది. పెండింగ్‌లో ఉన్న మరో 4 లోక్‌సభ స్థానాలపై చర్చ అనంతరం.. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ లో పోటీచేసే వారి పేర్లను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ 13 మంది అభ్యర్థులను ప్రకటించింది.. ఇవాల్టి సమావేశంలో నలుగురు ఎంపీ అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం ఉంది. కాగా ఖమ్మం ఎంపీ సీటు కోసం పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, భట్టి విక్రమార్క భార్య నందిని పోటీ పడుతున్న విషయం తెలిసిందే.

## మాజీ కేంద్ర మంత్రి, ఎల్కే అద్వానీకి భారతరత్న ప్రదానం

### మొదటి పేజీ తరువాయి

పధానులు పివి నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ లకు భారతరత్న అందించారు. ఆదివారం అద్వానీ ఇంటికి వెళ్లి భారతరత్నను అందించారు. ఈ ఏడాది ఐదుగురికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డులు ప్రకటించింది. అద్వానీకి భారతరత్న ప్రదానం చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జే.పీ. నడ్డా తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం పాకిస్తాన్ లో ఉన్న కరాచీలో 1927, నవంబర్ 8న ఎల్ కే అద్వానీ జన్మించారు. దేశ విభజన జరగడంతో అద్వానీ కుటుంబం భారతదేశానికి వచ్చింది.

## రికార్డు స్థాయిలో పెరుగుతున్న కరెంట్ వాడకం

### మొదటి పేజీ తరువాయి

అప్రమత్తమైంది. అధికారులు నిరంతరం సమీక్షలు చేస్తూనే క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేస్తున్నారు. డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరాపై దృష్టి సారించారు. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ రోజు రోజుకూ భారీగా పెరిగిపోతుంది. ఒకవైపు వ్యవసాయం కోసం వాడకం మరోవైపు పరిశ్రమలు, గృహ అవసరాలకు విద్యుత్‌ను భారీగా వినియోగిస్తున్నారు. దీంతో విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. గత ఏడాది మే నెలలో 15వేల 497 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉంది. ఈసారి మార్చి నెలలోనే 15,623 మెగావాట్ల అత్యధిక డిమాండ్ ఏర్పడింది. రాబోయే నెలల్లో 16,500ల మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తుంది. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని, గ్రేటర్ హైదరాబాద్ నగరంలో డిమాండ్ భారీగా ఉంది. సాధారణంగా ప్రతిఏటా 8 నుంచి 10శాతం మాత్రమే విద్యుత్ వినియోగం జరుగుతుంది. కానీ ఈసారి అంచనాలకు మించుతోందని అధికారులు లెక్కలు వేస్తున్నారు. డిమాండ్ ఎంత పెరిగినా తట్టుకునేందుకుగాను అదనపు లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, ఇతర అవసరమైనవన్నీ ఏర్పాటు చేశామని అధికారులు చెబుతున్నారు. విద్యుత్ అవసరాలు అందుకు తగిన చర్యలపై సీఎండీలు నిత్యం సమీక్షలు నిర్వహిస్తున్నారు. ట్రాన్స్ ఫార్మర్ల అవసరాలు, 33కేవీ, 11కేవీ సబ్ స్టేషన్ లు, ఫీడర్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సీఎండీ ముషారఫ్ ఫారూఖీ ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారు. పీక్ అవర్స్ ముగిసేవరకు అన్ని విభాగాల అధికారులు విధుల్లోనే అందుబాటులో ఉండాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారని అధికారులు చెబుతున్నారు. ఎస్పిడిసిఎల్ పరిధిలో విద్యుత్ వినియోగం రికార్డుస్థాయిలో నమోదు అవుతోందని భవిష్యత్‌లో మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# జిల్లాలోనే స.హ చట్టం దరఖాస్తుల నిర్లక్ష్యానికి చర్యలు

### మొదటి పేజీ తరువాయి

సమాచారం సంతృప్తి చెందకపోయినా లేదా అసలు సమాచారమే ఇవ్వకపోయినా ఎవరూ కూడా నిరుత్సాహం చెందద్దని ఇలాంటి పౌర సమాచార అధికారుల నిర్లక్ష్యాలను, బాధ్యతారాహిత్యానికి సంబంధించి పిర్యాదు చేస్తూ సమాచారం పొందుటకు మరియు బాధ్యతారాహిత్య చర్యలకు జనరల్ అడ్మినిస్ట్రేషన్ (కోఆర్డినేషన్ , %+రావీదూా=%) డిపార్ట్మెంట్ %+. ూా వీం చీశీ 253 ణఖ్వఽ% 12.01.2007 ప్రకారం జిల్లాలోని జిల్లా కలెక్టర్ కు చట్టబద్ధంగా దరఖాస్తు చేసుకొను వెసులుబాటు ఉందని ప్రతీ ఒక్కరూ ఈ వెసులుబాటును ఉపయోగించుకోవాలని రెడ్డి శేఖర్ సూచించారు. అంతే కాక ఈ చట్టాన్ని బాధ్యతాయ-ుతంగా అమలు కావడానికి కావాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు చట్టం అమలును పర్యవేక్షిస్తూ జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా రెవెన్యూ అధికారులు చట్ట బద్ధంగా వ్యవహరిస్తూ తగిన చర్యలతో ఆర్టీఐ దరఖాస్తుదారులకు సమాచారం ఇప్పించుటలో తగిన సత్వర చర్యలు తీసుకోవాల్సిందిగా సమాచార హక్కు చట్టం సంరక్షణ కమిటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శేఖర్ కోరారు. అదేవిధంగా చట్టం అమలులో గాని, సమాచారం ఇచ్చుటలో గాని విఫలమైన లేక బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన పౌర సమాచార అధికారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన, విభాగ పరమైన, సీసీఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను రెడ్డి శేఖర్ ఈ సందర్భంగా కోరారు. సమాచార హక్కు చట్టం ఒక చట్టబద్ధమైన హక్కు చట్టం. ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వ అధికారులను జవాబుదారితనంగా ఉంచడమే కాక, అవినీతి, అన్యాయాలను వెలికితీయడం అని అన్నారు శేఖర్. ఈ మే-రకు సమాచారం పాక్షికంగా ఇచ్చినా.. పూర్తిగా ఇవ్వకపోయినా అధికారులు జవాబుదారితనంగా ఉండడం లేదని, అవినీతి, అన్యాయాలను వెలికితీయడంలో సహకరించకుండా వారి తప్పులను కప్పి పుచ్చుకోడానికి సమాచారం బయటికి రాకుండా ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుపడుతున్నారని శేఖర్ ఆరోపించారు. కాబట్టి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న నిర్లక్ష్యపు పౌర సమాచార అధికారులను ఉపేక్షించరాదని రెడ్డి శేఖర్ అన్నారు.

## రాష్ట్రంలో కోటి 11 లక్షల మందికి "ఉపాధి హామీ ద్వారా" ఉపాధి

### మొదటి పేజీ తరువాయి

ఉండేలా మట్టి తీయడం, నాలాలు పూడిక తీయడం వంటి పనులు వేగంగా సాగుతున్నాయి. గ్రామ పంచాయతీలు, తండాలు, ఆవాసాల్లో ఉపాధి హామీ పనులకు వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. జాబ్ కార్డులేని వాళ్లు పంచాయతీ సెక్రటరీలను, స్పెషల్ ఆఫీసర్లను (సర్పంచ్ ల టర్మ్ పూర్తి అయినందున) ఆశ్రయిస్తున్నారు. వీళ్లు వివరాలు తీసుకొని మండల కేంద్రాలకు పంపిస్తున్నరు. ఉపాధి చట్టం ప్రకారం15 రోజుల్లో జాబ్ కార్డులు మంజూరు చేయాలనే రూల్ ఉండగా వారంలోగా ఇస్తున్నామని రూరల్ డెవలప్ మెంట్ అధికారులు చెబుతున్నారు. కార్డు రాకపోయినా 2 రోజుల్లో జాబ్ కార్డు నంబర్ ఇస్తున్నామని, వెంటనే పనికి వచ్చే వెసులుబాటు ఉందని అధికారులు తెలిపారు.

**కోటి మందికి పైగా పనిదినాలు**

రాష్ట్రంలో 53.03 లక్షల జాబ్ కార్డులు ఉండగా అందులో 1 కోటి 11లక్షల 31వేల మంది కూలీలు ఉన్నారు. వారిలో 61.12 లక్షల మంది కార్మికులు కూలి పనులకు హాజరవుతున్నారని రూరల్ డెవలప్ మెంట్ అధికారులు చెప్పారు. మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి 11కోట్ల 62 లక్షల పని రోజులను కేంద్రం కేటాయించింది. కూలీలకు వేతనంచెల్లించేందుకు కేంద్రం రూ.10.50 కోట్ల బడ్జెట్ ను మన రాష్ట్రానికి కేంద్రం కేటాయించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి కూలీలకు రూ.272 వేతనం చెల్లించగా 2024-25 సంవత్సరానికి ఈ కూలిని రూ.300కు పెంచుతూ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో 50 లక్షల మందికి లబ్ధి కలగనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 30 నాటికి 1,13,181 మందికి 100 రోజుల పని కల్పించామని రూరల్ డెవలప్ మెంట్ అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

**కూలీలకు రక్షణ ఏర్పాటు**

రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండలు అధికంగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్న 2 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 తరువాత పనుల్లో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో పనులు జరిగే ప్రాంతాల్లో కూలీలకు ఎండ నుంచి రక్షణ కలిగించేలా షెడ్లు నిర్మించారు. అలాగే తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లను గ్రామ పంచాయతీలు అందుబాటులో ఉంచాయి.

**వేగంగా పనులు జరుగుతున్నయి**

గత నెల రోజులుగా ఉపాధి హామీ పనులు వేగంగా జరుగుతున్నాయి. చెరువుల్లో పూడిక తీయడం, చెరువుల నుంచి రైతుల పొలాల దగ్గరకు నీళ్లు వెళ్లేలా ఫీడర్ చానెళ్లు నిర్మించడం వంటి పనులు జరుగుతున్నాయి. కూలి కూడా గిట్టుబాటు అవుతోంది. వచ్చే నెల నుంచి కూలి రేటు పెరుగుతోంది. ఎండలు అధికంగా ఉన్నందున కూలీలకు తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లను గ్రామ పంచాయతీలు అందిస్తున్నాయి. చాలా మంది కూలీలకు 100 రోజుల పనిపూర్తయింది. వచ్చే నెల నుంచి కూలీల సంఖ్య మరింత పెరగనుంది.

## అయోధ్యకు హైదరాబాద్ నుంచి విమాన సేవలు

### కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడి

తెలంగాణ బ్యూరో, మార్చి 31 (తీన్మార్ న్యూస్): అయోధ్య శ్రీరాముడి దర్శనానికి వెళ్లే భక్తుల కోసం హైదరాబాద్ నుంచి అయోధ్యకు డైరెక్ట్ విమాన సేవలు అందుబాటులోకి రానున్నాయని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తెలిపారు. విమాన సర్వీసు ప్రారంభించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు ఫిబ్రవరి 26న లేఖ రాసినట్టు చెప్పారు. దీనిపై స్పందించిన సింధియా వాణిజ్య విమానయాన సంస్థలతో మాట్లాడినట్లు వివరించారు. ఏప్రిల్ 2 నుంచి వారానికి 3 రోజులు (మంగళవారం, గురువారం, శనివారం) విమాన సేవలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు.

## కేయు రూ.431.20 కోట్ల బడ్జెట్‌కు అకడమిక్ సెనెట్ ఆమోదం

తెలంగాణ బ్యూరో కేయు, మార్చి 31 (తీన్మార్ న్యూస్): 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాకతీయ యూనివర్సిటీ ప్రతిపాదించిన రూ.431.20 కోట్ల బడ్జెట్‌కు అకడమిక్ సెనెట్ ఆమోదం తెలిపింది. వీసీ తాటికొండ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన 39వ అకడమిక్ సెనెట్ సమావేశంలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ హెడ్, ఆ విభాగం డీన్ ప్రొఫెసర్ పి అమ-రవేణి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సంవత్సరం పాటు ఉద్యోగుల వేతనాలు, విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, ఉద్యోగుల విరమణ భత్యాలు, ఇతర ఖర్చులు కలిపి మొత్తం రూ. 449. 73 కోట్లు కేటాయించారు. మొత్తం బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్‌ఇన్ ఎయిడ్‌గా (బ్లాక్ గ్రాంట్) 134. 94కోట్లు కాగా ఇతర వనరుల నుంచి రూ 296.26 కోట్లు రాబడి వస్తుందని అంచనా వేశారు. వీటిలో యూజీసీ ఎరియర్స్ రూపంలో రూ 32.81కోట్లు, అకడమిక్, ట్యూషన్ ఫీజులు రూపంలో రూ. 8కోట్లు, అంతర్గత వనరుల ద్వారా రూ 24.28 కోట్లు, పరీక్షల విభాగం నుంచి రూ. 58.79 కోట్లుగా చూపారు. 8 అంశాల్లో రాబడులు, ఖర్చులు చూపించారు. అంతర్గతంగా సమకూర్చుకునే నిధులతో కలిపి మొత్తం ఆర్థిక సంవత్సరంలో 431.20 కోట్లు రాబడిగా పేర్కొన్నారు. వివిధ అంశాల్లోనూ ఖర్చు కూడా అంతకంటే ఎక్కువగా 449 .73 కోట్లుగా చూపారు. ఈసారి లోటు బడ్జెట్ రూ. 8 కోట్ల 8లక్షలని వెల్లడించారు. ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు రూ 207 .44 కోట్లు,పరీక్షలు, అకడమిక్ కార్యక్రమాలకు రూ 63.44 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ బడ్జెట్‌ను అకడమిక్ సెనెట్ ఆమోదించింది. కేయూ ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు డాక్టర్ కోలశంకర్, డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ , సెనేట్ సభ్యులు మాణిక్యరావు, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ బి సురేష్‌లాల్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ జ్యోతి మాట్లాడారు. కాగా, దృశ్య ,శ్రవణ విధానంలో మూడు సంవత్సరాల అభివృద్ధి కార్యక్రమాలను వల్లాల పృథ్వీరాజ్ ప్రదర్శించారు.

**పరిశోధనలు నిరంతరం జరగాలి**

యూనివర్సిటీలో పరిశోధనలు నిరంతరం జరగాలి. పలు విభాగాల్లో అధ్యాపకుల కొరత ఎక్కువగా ఉంది. పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరం కావొద్దు. నిధుల సేకరణ జరగాల్సింటుంది. మౌలిక సదుపాయల కల్పన కూడా అవసరం. స్టాండింగ్ కమిటీ మినట్స్‌లో దొర్లిన తప్పులు కూడా ఎత్తిచూపారు.

**అధ్యాపకులను నియమించాలి**

కాకతీయ యూనివర్సిటీలో రెగ్యులర్ అధ్యాపకుల కొరత అధికంగా ఉంది. గత ప్రభుత్వం యూనివర్సిటీల్లో అధ్యాపకులను నియమించలేదు. కాంట్రాక్ట్, రెగ్యులర్ ఫ్యాకల్టీతోనే నెట్టుకొస్తున్నారు. కేయూకు న్యాక్ ఏప్లస్ గ్రేడ్ రావొచ్చు. అందుకు అధికారులు టీమ్ వర్క్‌చేసి సాధించొచ్చని తెలిపారు.

## కేంద్రీయ విద్యాలయాల్లో విడుదలైన నోటిఫికేషన్

### ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 15 వరకు దరఖాస్తులు ఆహ్వానం

తెలంగాణ బ్యూరో, మార్చి 31 (తీన్మార్ న్యూస్): పాఠశాలలో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాల నోటిఫికేషన్ వచ్చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్రీయ విద్యాలయాల్లోనూ 2024-25 విద్యా సంవత్సరానికిగానూ ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఆహ్వానం పలుకుతున్నారు. తల్లిదండ్రులు అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించే సంస్థలుగా కేంద్రీయ విద్యాలయాలను భావిస్తారు. ఇవి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడవడంతోపాటు క్వాలిటీ ఎడ్యుకేషన్, క్రమశిక్షణకు పెద్దపీట వేస్తాయి. అందుకే చాలా మంది పేరెంట్స్ తమ పిల్లలను కేంద్రీయ విద్యాలయాల్లో చేర్పించడానికి ఆసక్తి చూపుతుంటారు. ఒకటో తరగతి ప్రవేశాలకు సంబంధించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏప్రిల్ 1 ఉదయం 10 గంటల నుంచి ఏప్రిల్ 15 సాయంత్రం 5గంటల వరకు ఉంటుంది. కేంద్రీయ విద్యాలయాల్లో ఒకటో తరగతిలో పిల్లలను చేర్చాలంటే వారి వయసు కనీసం 6 సంవత్సరాలు ఉండాలి. అంత కంటే తక్కువ వయసు ఉంటే విద్యార్థుల అడ్మిషన్ ఫారమ్స్‌ను తిరస్కరిస్తారు. 2024 మార్చి 1 నాటికి 6 ఏళ్లు నిండిన విద్యార్థుల తరఫున వారి పేరెంట్స్ దరఖాస్తు చేసుకోవచ్చు. ఒకటో తరగతిలో సీటు కోసం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి తొలి ప్రొవిజినల్ లిస్ట్‌ను ఏప్రిల్ 19న ప్రకటిస్తారు. సీట్లు ఖాళీని బట్టి రెండో ప్రొవిజినల్ జాబితాను ఏప్రిల్ 29న, మూడో ప్రొవిజినల్ జాబితాను మే 8న విడుదల చేయనున్నట్టు కేవీ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. దీంతోపాటు రెండు, ఆ పైతరగతుల్లో (ఇంటర్ మినహాయించి) ఖాళీగా ఉండే సీట్ల భర్తీకి ఏప్రిల్ 1 ఉదయం 8గంటల నుంచి 10వ తేదీ సాయంత్రం 4గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలి. రెండో తరగతికి ఎంపికైన వారి జాబితాను ఏప్రిల్ 15న, మిగతా తరగతులన్నింటిలో అడ్మిషన్లకు జూన్ 29 తుది గడువుగా ప్రకటించారు. ఎంపికైన వారి జాబితాను 20 రోజుల్లోపు వెల్లడిస్తారు. మరిన్ని వివరాల కోసం కేంద్రీయ విద్యాలయం అధికారిక వెబ్‌సైట్ https://kvsangathan.nic.inను సందర్శించండి. నాన్-రెసిడెంట్ ఇండియన్స్ (ఎన్ఆర్ఐ)కు చెందిన పిల్లల అడ్మిషన్ ఫారమ్‌లను కేంద్రీయ విద్యాలయాలు అంగీకరించవు.

## ఎస్ఐబి మాజీ డైరెక్టర్ ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డట్టు సమాచారం

### కంప్యూటర్స్, సెల్‌ఫోన్స్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిన అధికారులు

### వారం పాటు కస్టడీకి కోరనున్న దర్యాప్తు బృందం